


నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

ఎన్టీఆర్ కృష్ణా

సోమవారం 5 మే 2025 పేజీలు 8


## ఆలయ ఇంజనీరింగ్ శాఖ వైఫల్యం?
# భక్తులకు శాపమా..?

(పెనుగంచిప్రోలు, మే 5, మేజర్ న్యూస్)



2లో

## ప్రశాంతంగా ముగిసిన నీట్

జిల్లాలో 13,625 మందికిగాను 13,455 మంది (98.75 శాతం) హాజరు

మొదట్నుంచి ప్రతి దశలోనూ అధికారుల అప్రమత్తత

పరీక్ష నిర్వహణ తీరును నిరంతరం పర్యవేక్షించిన కలెక్టర్ డా. జి.లక్ష్మీశ



ఎన్టీఆర్ జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్ : ఆదివారం నిర్వహించిన నీట్-2025 పరీక్ష ప్రశాంతంగా ముగిసిందని, ఎన్టీఏ మార్గదర్శకాలకు అనుగుణంగా ప్రతి విషయంలోనూ అప్రమత్తంగా వ్యవహరించినట్లు కలెక్టర్ డా. జి.లక్ష్మీశ తెలిపారు. ఎన్టీఆర్ జిల్లాలో 28 కేంద్రాల్లో మధ్యాహ్నం 2 గంటల నుంచి మిగతా 2లో...



## నగరంలో గాలి - వాన
# బీభత్సం

వివరాలు 2లో

- విరిగిపడిన చెట్లు... కూలిన హోర్డింగులు...
- వాయువేగంతో స్పందించిన కలెక్టర్
- క్షేత్రస్థాయి పర్యటనతో "నీట్" అభ్యర్థులకు తొలగిన అడ్డంకులు...



(మొదటిపేజీ తరువాయి)



## ప్రశాంతంగా ముగిసిన నీట్

5 గంటల వరకు జరీక్ష జరగ్గా.. 13,625 మంది అభ్యర్థులకుగాను 13,455 మంది (98.75 శాతం) హాజరైనట్లు ఆయన వెల్లడించారు. కలెక్టర్ లక్ష్మీశ ఆదివారం నగరంలోని పీఎస్‌సీఎంఆర్ ఇంజనీరింగ్ కళాశాల పరీక్షా కేంద్రాన్ని సందర్శించి, అభ్యర్థుల బయోమెట్రిక్ ధ్రువీకరణ ప్రక్రియను పరిశీలించారు. అదేవిధంగా పీబీ సిద్ధార్థ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల, వీపీ సిద్ధార్థ పబ్లిక్ స్కూల్ పరీక్షా కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఎక్కడా అవాంఛనీయ ఘటనలు జరక్కుండా జాగ్రత్తగా ఉండాలని అధికారులను ఆదేశించారు. కేంద్రంలో విద్యార్థులు ప్రశాంత వాతావరణంలో పరీక్ష రాసేందుకు చేసిన ఏర్పాట్లు, సీటింగ్ అరేంజ్‌మెంట్ సరిగా ఉందా? లేదా? తదితర విషయాలను పరిశీలించారు. అనంతరం కలెక్టరు కార్యాలయంలో మాట్లాడుతూ బయోమెట్రిక్ హాజరు, కంట్రోల్ రూమ్ విధులు, సీటింగ్ అరేంజ్‌మెంట్, వీడియోగ్రఫీ, సీల్డ్ కవర్స్, నివేదికలు, కాన్ఫిడెన్షియల్ మెటీరియల్ నిర్వహణ తదితరాలపై నిర్వహణ అధికారులు, సిబ్బందికి శిక్షణ ఇచ్చినట్లు తెలిపారు. ప్రతిష్టాత్మక పరీక్షను లోటుపాట్లకు తావులేకుండా నిర్వహించేందుకు పూర్తిస్థాయిలో అవగాహన కల్పించామన్నారు. సిటీ కోఆర్డినేటర్, సెంటర్ సూపరింటెండెంట్, డిప్యూటీ సెంటర్ సూపరింటెండెంట్, అబ్జర్వర్లు, ఇన్విజిలేటర్లు.. ఇలా ప్రతిఒక్కరూ సమన్వయంతో పనిచేసి ప్రతిష్టాత్మక పరీక్షను విజయవంతంగా నిర్వహించడంలో భాగస్వాములైనందుకు వారికి అభినందనలు తెలియజేస్తున్నట్లు కలెక్టర్ లక్ష్మీశ తెలిపారు.



# ఆలయ ఇంజనీరింగ్ శాఖ వైఫల్యం? భక్తులకు శాపమా..?







**పెనుగంచిప్రోలు మే 5 మేజర్ న్యూస్ :** శ్రీ తిరుపతమ్మ అమ్మవారి దేవస్థానంలో భక్తుల కొరకు జరిగే అమ్మవారి ఆలయ అభివృద్ధి కార్యక్రమాలలో ఇంజనీరింగ్ శాఖ అధికారుల నిర్లక్ష్యం భక్తులకు శాపంగా మారుతుంది. ఇంజనీరింగ్ శాఖ అధికారుల వైఫల్యం మూలంగా అమ్మవారి దర్శనానికి వచ్చే వేలాదిమంది భక్తులు అనేక రకాల ఇబ్బందులకు గురి అవుతున్నారు అనడంలో అతిశయోక్తి లేదు...

ఎన్టీఆర్ జిల్లాలో అత్యంత ప్రాముఖ్యత కలిగిన దేవాలయాల్లో పెనుగంచిప్రోలు శ్రీ తిరుపతమ్మ అమ్మవారి దేవాలయం ఒకటి. భక్తులు అడిగిందే తడువుగా తమ కోరికలను తీర్చే ఇలవేల్పుగా అమ్మవారిని భక్తులు కొలుస్తారు. నిత్యం భక్తులతో కళకళలాడే ఈ దేవాలయంలో దేవాలయ శాఖ అధికారుల పర్యవేక్షణ ఇంజనీరింగ్ శాఖ అధికారుల నిర్లక్ష్యం వలన అమ్మవారి దర్శనానికి వచ్చిన భక్తులు ఇబ్బందులకు గురి అవుతున్నారని వారు వాపోతున్నారు.

ఇటీవల కోట్లాది రూపాయలు అమ్మవారి ఆలయ నిధుల నుండి నిర్మాణం చేపట్టిన స్నానాలు డార్మెటరీ వద్ద టాయిలెట్ పైపులు లీకై దుర్వాసన వెదజల్లుతున్నది. ఇలాంటి సంఘటనలు దేవాలయంలో అనేకం. అయినప్పటికి సంబంధిత శాఖ అధికారులు అటువైపు చూసిన పాపాన పోలేదని భక్తులు విమర్శిస్తున్నారు. నిర్మాణం చేపట్టి సుమారు మూడు నెలల ముచ్చటగానే భక్తులకు శాపంగా మారిందని భక్తులు వాపోతున్నారు. దీనిలో ఇంజనీరింగ్ శాఖ అవినీతి బట్టబయలు అయినదని భక్తులు విమర్శిస్తున్నారు. కనుక ఆలయ ఈవో ప్రత్యేకంగా విచారణ జరిపించి నాణ్యతా ప్రమాణాలను పాటించని ఇంజనీరింగ్ శాఖ అధికారులు సిబ్బందిపై చర్యలు చేపట్టాలని భక్తుల కోరుతున్నారు. ఇప్పటికే ఇంజనీరింగ్ శాఖ వాళ్లపై గతంలో అనేక ఆరోపణలు వచ్చినవి. అమ్మవారి పసుపు కుంకుమ బండ్ల దగ్గర నుంచి ఆలయంలో పసుపు కుంకుమ నేలపాలైన విషయంలో ఇంజనీరింగ్ శాఖ అత్యుత్సాహం ప్రదర్శించటం ఇంజనీరింగ్ శాఖ నిర్లక్ష్యం కారణంగా జరిగిందని ఆరోపణలు అప్పట్లో బాగా వినిపించాయి. అదేవిధంగా జైంట్ వీల్ ప్రమాదంలో వ్యక్తి దుర్మరణం చెందటం ఇంజనీరింగ్ శాఖ అవినీతి వలన జరిగిందని విమర్శలు కూడా ఉన్నాయి. కనుక దేవదాయ శాఖ ఉన్నతాధికారులు ఇంజనీరింగ్ శాఖ అవినీతి అక్రమాలపై సమగ్ర విచారణ జరిపించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని అమ్మవారి భక్తులు కోరుతున్నారు.



# నగరంలో గాలివాన బీభత్సం







### విరిగిపడిన చెట్లు... కూలిన హోర్డింగులు...

### వాయువేగంతో స్పందించిన కలెక్టర్...

### క్షేత్రస్థాయి పర్యటనతో "నీట్" అభ్యర్థులకు తొలగిన అడ్డంకులు...

**విజయవాడ బ్యూరో, మేజర్ న్యూస్ :** ప్రతిరోజు ఎండ వేడిమితో ఉక్కిరిబిక్కిరయ్యే నగరవాసులు ఆదివారం ఉదయం ఒక ఆహ్లాద వాతావరణం అనుభవించారు. ఈ ఆనందం ఎంతోసేపు నిలవలేదు. క్షణాల్లో చిమ్మ చీకట్లు కమ్ముకున్నాయి. ఒక్కసారిగా వాతావరణం మారిపోయింది. చల్లనిగాలులు ఉన్నట్టుండి ఈదురుగాలులుగా మారాయి. ఈ గాలుల దెబ్బకు పెద్ద పెద్ద వృక్షాలు నేలకూలాయి. వాణిజ్య ప్రచారం కోసం రోడ్ల పక్కన ఏర్పాటు చేసిన హోర్డింగులు రోడ్లపై కుప్పకూలాయి. ఇవన్నీ గాలివాన వచ్చిన సమయంలో సాధారణంగా జరుగుతాయి. కానీ ఈ ఆదివారం దాదాపు 13 వేల మంది నీట్ అభ్యర్థులు పరీక్షకు హాజరు కావాల్సిన సమయంలో జరగడంతో ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డాక్టర్ జి. లక్ష్మీశ నీట్ అభ్యర్థులు పరీక్ష కేంద్రాలకు చేరేందుకు రవాణా సౌకర్యాలలో ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా వాయు వేగంతో స్పందించారు. పాలీ క్లినిక్ రోడ్డు, నిర్మలా కాన్వెంట్ జంక్షన్, హనుమాన్ పేట తదితర ప్రాంతాలకు ఈదురుగాలులు ప్రారంభమైన వెంటనే ఎన్డీఆర్ఎఫ్, కార్పొరేషన్ సిబ్బందిని వెంట తీసుకుని క్షేత్రస్థాయి పర్యటనకు బయలుదేరారు. ఎక్కడెక్కడ చెట్లు కూలాయో.. హోర్డింగులు విరిగిపడ్డాయో క్షణాల్లో సమాచారం సేకరించారు. నీరు నిలిచిపోయే అవకాశం ఉన్న లోతట్టు ప్రాంతాలలో మోటార్లతో నీటిని వెంటనే తోడించారు. నగరంలో నీట్ పరీక్ష కేంద్రాలకు వెళ్లే ప్రతి మార్గాన్ని రవాణా వాహనాలకు ఇబ్బంది లేకుండా తక్షణం చక్కదిద్దారు. ఒక్క నిమిషం ఆలస్యమైనా నీటి అభ్యర్థులను పరీక్షా కేంద్రంలోనికి అనుమతించరు అనే విషయం దృష్టిలో పెట్టుకొని ప్రతి విద్యార్థి నిర్ణీత వ్యవధిలో పరీక్ష కేంద్రాలకు చేరుకునేలా పరిస్థితులు చక్కదిద్దారు. జిల్లా యంత్రాంగం మొత్తాన్ని అప్పటికప్పుడు సమన్వయం చేశారు. సాధారణ సందర్భాల్లో కంటే విద్యార్థులు పరీక్షలకు హాజరయ్యే సమయంలో ఇటువంటి ఇబ్బందికర పరిస్థితులు తలెత్తినప్పుడు జిల్లా యంత్రాంగం ఎంత వేగంగా స్పందిస్తుందో కలెక్టర్ క్షేత్రస్థాయిలో చేసి చూపించారు.

ఈ సందర్భంగా మీడియా ప్రతినిధులతో జిల్లా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ ఈరోజ ఉదయం అరగంటలో జిల్లాలో సగటు వర్షపాతం 14.87 మిల్లీ మీటర్లుగా నమోదయిందని, లోతట్టు ప్రాంతాల్లో నీరు నిలిచిందని తెలిపారు. ఈ రోజు రేపు వాతావరణ లో మార్పులు ఉంటాయని ఈదురు గాలులు ఉరుములు మెరుపులతో కూడిన వర్షం పడే అవకాశం ఉందని వాతావరణ కేంద్రం ప్రకటించిన నేపథ్యంలో జిల్లా యంత్రాగాన్ని అప్రమత్తం చేశామన్నారు. ప్రజలు తగు జాగ్రత్తలతో అప్రమత్తంగా ఉండాలని, ఈదురు గాలులకు చెట్లు కూలిపోయే అవకాశం ఉందని చెట్ల కింద వాహనాలు నిలపకుండా భద్రమైన ప్రదేశాల్లో పార్కింగ్ చేసుకోవాలన్నారు. వర్షాలు పడే సమయంలో తప్పని సరైతేనే బయటకు రావాలని పేర్కొన్నారు. ఏదైనా అత్యవసర పరిస్థితి తలెత్తితే కలెక్టరేట్లో ప్రజల సౌకర్యం కోసం కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశామన్నారు. ఎవరికి ఎటువంటి ఇబ్బంది వచ్చినా 9154970454 నంబర్ కు ఫోన్ చేసి సహాయం పొందవచ్చునని తెలిపారు. ముఖ్యంగా రానున్న రెండు రోజుల్లో ఇటువంటి గాలి.. వాన వాతావరణం ఉంటుందన్నారు. ఏదైనా పనిమీద బయటకు వెళ్లిన పౌరులు గాలి వాన వాతావరణం కనిపిస్తే ఎక్కడ ఉన్నవారు అక్కడే ఆగిపోవాలన్నారు. ప్రధానంగా వృద్ధులు, చిన్నారులు చాలా జాగ్రత్తగా ఉండాలని సూచించారు. పౌరులు నిర్లక్ష్య ధోరణి తో ఇబ్బందులు గురికావద్దని సూచించారు. జిల్లా ప్రజలకు ఎక్కడ ఎటువంటి ఇబ్బందులు తలెత్తినా కలెక్టర్ కార్యాలయం తక్షణం స్పందిస్తుందని ఇరవై నాలుగు గంటలు కంట్రోల్ రూమ్ లో అధికారులు సిబ్బంది అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకున్నామని తెలిపారు.





# రౌడీషీటర్‌లకు, సస్పెక్ట్‌లకు కౌన్సిలింగ్



**విజయవాడ క్రైం, మేజర్ న్యూస్ :** ఎన్.టి.ఆర్.జిల్లా పోలీస్ కమీషనరేట్ ఇన్ చార్జ్ పోలీస్ కమీషనర్ సర్వ శ్రేష్ఠ త్రిపాటి ఆదేశాల మేరకు పోలీసు కమిషనరేట్ పరిధిలోని అన్నీ పోలీసు స్టేషన్ల పోలీసు అధికారులు వారి వారి సిబ్బందితో కలిసి ఆయా పోలీసు స్టేషన్ పరిధిలోని రౌడీషీటర్ లకు, లా & ఆర్డర్, క్రైమ్ సస్పెక్ట్ లకు, చెడునడత కలిగిన వ్యక్తులకు వివిధ సమయాలలో ఆదివారం కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లా డుతూ ప్రతి ఒక్కరూ ఎలాంటి నేరాలకు పాల్పడకుం డా నేర ప్రవృత్తిని మాని మంచి నడవడి కతో, సత్ప్రవర్తనతో మెలగాలని, ఎటు వంటి అసాంఘిక కార్యక్ర మాలలో పాల్గోవడం చేయరాదని, ఎవరైనా చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడిన వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని, అంతేకా కుండా గంజాయి, ఇతర మత్తు పదార్థాల వినియోగం, అక్రమ రవాణా చేయకుండా సత్ ప్రవర్తన మార్గంలో నడవాలని, ప్రతి ఒక్కరు చెడు వ్యసనాలను దూరం చేసుకుని మంచి ప్రవర్తనతో మెలగాలని సూచించారు. ప్రతి ఒక్కరిపై పోలీస్ వారి నిఘా ఏర్పాటు చేయడం జరుగుతుందని, ఎవ్వరైనా ఎక్కడైనా గొడవలు, ఇతర నేరాలలో పాల్గొంటే వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు.








# పూర్వపు విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

## కళకళలాడిన విజ్ఞాన్ విహార పాఠశాల

**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** పూర్వ విద్యార్థుల కలయికతో ఆదివారం విజ్ఞాన విహార పాఠశాల కళకళలాడింది. ఇరవైఐదేళ్ల నాడు కలసి చదువుకున్నారు. ఎక్కడెక్కడో ఉద్యోగాలు, వ్యాపారాలు, ఇతర రంగాల్లో స్థిరపడ్డారు. ఉన్నతికి దోహద పడ్డ ఆచదువుల నిలయంలో ఇరువై ఐదు వసంతాల తరువాత కలిశారు. అదీ తాము 10 చదువుకున్న తరగతి గదిలో కలిసి ముచ్చట్లు తోనూ, తమ చిన్ననాటి మిత్రులను కలిసామనే సంతోహంతో కేర కొట్టారు, ఏరా, ఉరేయ్ అనే పిలుపుతో విజ్ఞాన విహార్ పాఠశాల ఒకనాటి శిశువిద్యా మందిరం మురిసి పోయింది. అవనిగడ్డలోని శ్రీ గద్దే వెంకట సత్యనారాయణ శిశువిద్యామందిరంలో 1 నుంచి 10వ తరగతి చదువుకున్న విద్యార్థులు, (1999–2000) పదోతరగతి బ్యాచ్ వాళ్లు ఇప్పటి విజ్ఞాన్ విహార్ పాఠశాలలో ఆత్మీయ సమ్మేళనం జరుపుకున్నారు. పూర్వపు విద్యార్థులు సమావేశానికి హాజరైనారు. తాముఎక్కడ ఉంటున్నదీ, చేస్తున్న ఉద్యోగం,కుటుంబబ వివరా ఒకరికొకరు తెలుసుకున్నారు. నాడు తమకు అక్షర భిక్ష పెట్టిన గురువుల పాదాలకు నమస్కరించి ఘనంగా అప్పటి పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆకుల వెంకటరత్నారావు, తెలుగు పండితులు పెనుమూడి శివసుబ్రహ్మణ్యం



ఉపాధ్యాయులు జె.ఎస్.శాస్త్రి, వ్యాయా మోపాధ్యాయుడు పర్చూరి సుదర్శనరావులతో పాటు కామేశ్వరరావులను సత్కరించి వారి దీవెనలను అందుకున్నారు. అందరూ కలిసి నాటి మధుర జ్ఞాపకాలను వేసుకుంటూ కలిసి భోజనాలు చేశారు. అనంతరం గురువులతో కలిసి గ్రూప్ ఫోటో దిగి మధుర స్మృతులు పదిలపరుచుకున్నారు.

# బీసీ జనగణన దేశ ప్రజల చిరకాల స్వప్నం...



## గౌతు లచ్చన్న విగ్రహానికి పాలాభిషేకం చేసిన బీసీ నేతలు

**తోట్లవల్లూరు మే 4 మేజర్ న్యూస్ :** తోట్లవల్లూరు మండల పరిధిలోని రొయ్యూరు గ్రామంలో సర్దార్ గౌతు లచ్చన్న విగ్రహానికి బీసీ నాయకులు పాలాభిషేకం చేశారు. కూటమి ప్రభుత్వం దేశంలో బీసీ జనగణన చేసేందుకు నిర్ణయించడం పట్ల వారు హర్షం వ్యక్తం చేస్తూ పాలాభిషేకం చేశారు. రాజ్యాంగ స్ఫూర్తితో బీసీ జన గణన చేపట్టడం వల్ల రానున్న రోజుల్లో కేంద్ర, రాష్ట్ర చట్టసభల్లో బీసీలకు ప్రాతినిధ్యం పెరగడం శుభసూచకమని ఈ సందర్భంగా పలువురు పేర్కొన్నారు. రానున్న రోజుల్లో బీసీలకు రాజకీయ, సామాజిక, ఆర్థిక ఎదుగుదలకు నిర్ణయం తీసుకున్న ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు లకు ఈ సందర్భంగా వారు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీ ఫార్మా అధ్యక్షులు లుక్కా నరేష్, స్వచ్ఛంద సేవకులు సూరి పవన్ కుమార్, బీసీ జనగణన అధ్యక్షుడు లుక్కా వెంకట శ్రీనివాసరావు, మోర్ల రాంబాబు, లుక్కా వెంకటరమణ, మోర్ల చంద్రశేఖర్, లుక్కా దుర్గా నాగేశ్వరావు, పలువురు గ్రామస్తులు పాల్గొన్నారు.




## శామ్‌సంగ్ ఫ్యాబ్ గ్రాబ్ ఫెస్ట్‌లో గాడ్జెట్లు, ఉపకరణాలపై భారీ తగ్గింపులు

**విజయవాడ మేజర్ న్యూస్ :** శామ్‌సంగ్, భారతదేశపు అతిపెద్ద వినియోగదారుల ఎలక్ట్రానిక్స్ బ్రాండ్, ఈ వేసవిని మరింత వేడెక్కిస్తూ తన బ్లాక్‌బస్టర్ సేల్ 'ఫ్యాబ్ గ్రాబ్ ఫెస్ట్'ను మళ్లీ తెస్తోంది. మే 1 నుంచి ప్రారంభమయ్యే ఈ ఆసక్తికరమైన షాపింగ్ ఉత్సవం, శామ్‌సంగ్ అత్యాధునిక ఉత్పత్తులపై అద్భుతమైన, పరిమిత కాలం కోసం అందించే ప్రత్యేక ఆఫర్లను తీసుకురానుంది. ఈ ఆఫర్లు ప్రత్యేకంగా సాంసంగ్ డాట్ కామ్, శామ్‌సంగ్ షాప్ యాప్, శామ్‌సంగ్ ఎక్స్‌క్లూజివ్ స్టోర్లలో లభిస్తాయి.

## తిరుపతిలో లెర్నింగ్ సెంటర్ ప్రారంభించిన వేదాంతు




**విజయవాడ మేజర్ న్యూస్ :** భారతదేశంలో ప్రముఖ విద్యా వేదిక అయిన వేదాంతు, ఈ నెల 4న తిరుపతిలోని న్యూ మారుతి నగర్‌లో సరికొత్త లెర్నింగ్ సెంటర్‌ను ఏర్పాటు చేస్తుంది. తాజా వేదాంతు లెర్నింగ్ సెంటర్ ను ప్రారంభించడం ద్వారా అధిక నాణ్యత గల విద్యను మరింత సరసమైనదిగా అందుబాటులోకి తీసుకురావాలనే లక్ష్యం వైపు ముఖ్యమైన అడుగు వేస్తున్నట్లు అయ్యింది. అభ్యాస నమూనా అత్యాధునిక సాంకేతికత, డేటా ఆధారిత బోధన, వ్యక్తిగతీకరించిన మార్గదర్శకత్వాన్ని మిళితం చేసి ప్రభావవంతమైన అభ్యాస అనుభవాలను అందిస్తుంది. భారతదేశం అంతటా 100 శాతం ఆఫ్‌లైన్ కేంద్రాల వేగంగా విస్తరిస్తున్న నెట్‌వర్క్ తో, జేఈఈ, నీట్, స్టేట్ బోర్డ్ పరీక్షలకు సిద్ధమవుతున్న విద్యార్థులకు వ్యక్తిగతీకరించిన విద్య కోసం వేదాంతు కొత్త బెంచ్‌మార్క్ ను నిర్దేశిస్తోంది.

## కాలిక్ తల్లి మృతదేహానికి నివాళులర్పించిన కైలే



**పామర్రు మే 4 మేజర్ న్యూస్ :** పామర్రు టౌన్ లో ఆషా ఆప్టికల్స్ కాలిక్ తల్లి మరణించగా ఆమె భౌతికకాయాన్ని మాజీ శాసనసభ్యులు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి కైలే అనిల్ కుమార్ సందర్శించి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆమె కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతి తెలియజేసారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు కాకర్ల వెంకటేశ్వరరావు, ఆరేపల్లి శ్రీనివాసరావు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

## కాలిక్ కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపిన ఎమ్మెల్యే



**పామర్రు మే 4 మేజర్ న్యూస్:** పామర్రు టౌన్‌లో ఆషా ఆప్టికల్స్ కాలిక్ తల్లి మరణించగా ఆమె పార్ధివదేహానికి పామర్రు శాసనసభ్యులు వర్ల కుమార్ రాజా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి తన ప్రగాఢ సానుభూతిని తెలియపరిచారు. ఈ కార్యక్రమంలో కుమార్ రాజా తోపాటు తెలుగుదేశం పార్టీకి చెందిన పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## 25 సం.ల తర్వాత డిగ్రీ విద్యార్థుల ఆత్మీయ కలయిక

నందిగామ, మే 4, మేజర్ న్యూస్: పట్టణంలోని కె.వి.ఆర్ కళాశాల యందు 1998- 2001లో బిఎస్సి ఎంపీసీ తెలుగు మీడియం చదివిన విద్యార్థిని విద్యార్థుల ఆత్మీయ సమావేశం రైతుపేట రామకృష్ణ ప్లాజలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కళాశాల పూర్వ విద్యార్థులు, అధ్యాపక బృందం పాల్గొన్నారు. కళాశాలలో బిఎస్సి డిగ్రీ పూర్తి చేసి 25 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా స్నేహితులు ఆత్మీయ పలకరింపులు వారు ఏ ఏ వృత్తులలో ఉన్నారు ఎక్కడెక్కడ స్థిరపడ్డారు అనే విషయాలు ఒకరు కొకరు పంచుకున్నారు. అదేవిధంగా కళాశాలలో చదివిన రోజుల్లో ఎన్నెన్నో జ్ఞాపకాలు ఎన్నెన్నో సంతోషాలు ఎన్నో సరదాలు, చేసిన చిలిపి పనులు, సలహాలు, వాదనలు ఒకరితో ఒకరు పంచుకున్నారు.ఈ కార్యక్రమంలో కెవిఆర్ కళాశాల పూర్వ ప్రిన్సిపాల్ అయిన వి ఆంజనేయులు, టీ కోటేశ్వరావు ఎన్. శివప్రసాద్, అధ్యాపక బృందం స్వామి, రజనీకాంత్,కే నరసింహారావు,షర్మిల, వాసుదేవరావు సాంబశివరావు, లగడపాటి సంగయ్య తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ తిరుపతమ్మ అమ్మవారిని దర్శించుకున్న జెడిటి.రాధేష్



పెనుగంచిప్రోలు, మే 3, మేజర్ న్యూస్ : శ్రీ తిరుపతమ్మ అమ్మవారి దేవస్థానంనకు అమ్మవారి దర్శనార్థము తెలంగాణ జెడి. టి. రాధేష్ మురళి (పూర్వ నందిగామ డి.ఎస్.పి గా విధులు నిర్వహణ) ఇచ్చేసినారు. దేవస్థానం తరుపున వారికి ఆలయఅధికారులు స్వాగతం పలికి దర్శనం ఏర్పాటు చేసి అనంతరం ఆశీర్వచనం శేషవస్త్రాలు, తీర్థప్రసాదాలు అందించారు.

## బంటుమిల్లిలో గాలివాన బీభత్సం

### రోడ్లు జలమయం, ఉరుములు, మెరుపులకు ప్రజలు బెంబేలు



బంటుమిల్లి మేజర్ న్యూస్: బంటుమిల్లిలో ఆదివారం ఉదయం గాలివాన బీభత్సం సృష్టించింది. వాతావరణంలో మార్పు రావడంతో కారు మబ్బులు పాటు ఈదురు గాలులు మొదలయ్యాయి. పెద్ద శబ్దాలతో ఉరుములు, మెరుపులతో కూడిన భారీ వర్షాలతో ప్రజలు ఒక్కసారిగా ఉలిక్కిపడ్డారు. ఈదురు గాలులు బలంగా వేయడంతో తీవ్ర స్థాయిలో భారీ చెట్లు కొమ్మలు విరిగి మరికొద్దిచోట్ల వృక్షాలు నేలకొరిగాయి. తీవ్రఎండ వేడికి జనం అల్లాడు తుండగా అకస్మాత్తుగా వాతావరణం మార్పుతో ఆకాశమంత మబ్బులతో దట్టంగా అలుముకొని చీకటిని తలపించింది. భారీ వర్షానికి బందరు రోడ్డు ప్రధాన రహదారి జలమయమయ్యాయి. రోడ్ల పైన వాహనాలు ఎక్కడికి ఎక్కడ నిలిచిపోయాయి. విద్యుత్ సరఫరాకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. లోటట్టు ప్రాంతాలకు నీరు చేరడంతో స్థానికులకు తీవ్ర సౌకర్యం గురయ్యారు. వర్షానికి భారీ ఈదురుగాలను తోడవడంతో గాలివాన బీభత్సనికి ప్రజలు బెంబేలెత్తారు.

# ఘనంగా భగీరథ మహర్షి జయంతి వేడుకలు

### భగీరథుని స్ఫూర్తితో ఏదైనా సాధించవచ్చు : జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ





మచిలీపట్నం మేజర్ న్యూస్ : భగీరథుని స్ఫూర్తితో జీవితంలో అనుకున్నది సాధించవచ్చని కృష్ణా జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ పేర్కొన్నారు. ఆదివారం కలెక్టరేట్లోని ప్రజా సమస్యల పరిష్కార వేదిక సమావేశపు మందిరంలో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జరిగిన భగీరథ మహర్షి జయంతి వేడుకల కార్యక్రమంలో భగీరథ మహర్షి చిత్రపటానికి జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ, రెవెన్యూ అధికారి కే చంద్రశేఖరరావు పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ తపస్సుతో గంగను దివి నుంచి భువికి దించిన భగీరథుడు మహ తపస్వీ అన్నారు. పట్టుదలకు మారుపేరుగా నిలిచారని, ఆయనను స్ఫూర్తిగా తీసుకొని చిత్తశుద్ధితో ప్రయత్నం చేస్తే జీవితంలో ఏదైనా సాధించవచ్చని అన్నారు. జిల్లా రెవెన్యూ అధికారి కే చంద్రశేఖర రావు పరిపాలన అధికారి వీరాంజనేయ ప్రసాద్, జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ అధికారులు, సగర కుల సంఘ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అమలాదాస్ ఆధ్వర్యంలో పాత్రికేయులకు ఘన సన్మానం







గన్నవరం, మే 4, మేజర్ న్యూస్ : సమాజ సేవ కోసం అలుపెరుగని యోధులుగా పనిచేస్తున్న పాత్రికేయుల కృషి అభినందనీయం అని ఉమ్మడి కృష్ణాజిల్లా మాలమహానాడు అధ్యక్షుడు వీరాబత్తిన అమలాదాస్ అన్నారు. ప్రపంచ పత్రికా స్వేచ్ఛ దినోత్సవం సందర్భంగా గన్నవరంలోని ఐకాన్ అకాడమీ సెంటర్ వద్ద అమలాదాస్ ఆధ్వర్యంలో పలువురు పాత్రికేయులను దుశ్శాలువాలతో సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో జరిగే ప్రతి విషయాన్ని ప్రజలకు చేరవేసి చైతన్య వంతులను చేయడంలో పాత్రికేయుల పాత్ర కీలకం అన్నారు. సామాన్య ప్రజలకు, ప్రభుత్వాలకు మధ్య వారధిగా పనిచేసున్న కలం యోధులను సత్కరించుకోవడం సంతోషంగా ఉందన్నారు. ఈ సందర్భంగా సీనియర్ పాత్రికేయుడు కోడూరు రామకృష్ణ (ఆర్కే) మాట్లాడుతూ.. మాలల అభివృద్ధి కోసం అమలాదాస్ చేస్తున్న కృషి ఎనలేనిది అన్నారు. ఆయన చేసే అనేక పోరాటాలు, సేవా కార్యక్రమాలు స్వయంగా కవర్ చేయడం జరిగిందన్నారు. పాత్రికేయుల కష్టాన్ని గుర్తించి ప్రపంచ పత్రికా స్వేచ్ఛ దినోత్సవం సందర్భంగా పాత్రికేయులను సత్కరించటం అభినందనీయం అన్నారు. అమలాదాస్ తన జాతికోసం చేసే పోరాటంలో మరిన్ని సేవా కార్యక్రమాలు కూడా చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాత్రికేయులు గుర్రం ప్రసాద్, అబ్బూరి వినోద్, రామెళ్ళ శివరాంబాబు,రవి మాస్టర్ తదితరులు పాల్గొన్నారు.

## యాసం చిట్టిబాబు నేతృత్వంలో కొనకళ్ళ జన్మదిన వేడుకలు



అవనిగడ్డ, మేజర్ న్యూస్ : జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు, ఆర్టీసీ చైర్మన్ మచిలీపట్నం మాజీ పార్లమెంట్ సభ్యులు కొనకళ్ళ నారాయణరావు జన్మదిన వేడుకలు అవనిగడ్డ మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు యాసం చిట్టిబాబు నేతృత్వంలో ఘనంగా జరిగాయి. ఆదివారం స్థానిక రాజీవ్ గాంధీ సెంటరులో జరిగిన ఈ కార్యక్రమంలో నియోజకవర్గానికి చెందిన పలువురు తెలుగుదేశం పార్టీ నేతలు పాల్గొని కొనకళ్ళ నారాయణరావు చేత కేక్ కట్ చేయించి అభిమానులకు పంచిపెట్టారు.

ఈ సందర్భంగా కృష్ణాజిల్లాలో తెలుగుదేశం పార్టీ అభ్యున్నతి కోసం నిస్వార్థంగా సేవలందిస్తున్న కొనకళ్ళ నారాయణ రావు కార్యకర్తలకు ఆదర్శంగా నిలుస్తున్నారన్నారు.. ఈ కార్యక్రమంలో యాసం చిట్టిబాబుతో పాటు జిల్లా తెలుగు మహిళా కమిటీ అధ్యక్షురాలు తలశిల స్వర్ణలత, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు మాచవరపు ఆదినారాయణ, మండల కార్యదర్శి కర్రా సుధాకర్, విశ్వనాధుని మురళి, మెండు లక్ష్మణ రావు, ఉప్పల ప్రసాద్, విశ్వనాధపల్లి పాప, సుంకర లక్ష్మీ, యాసం లంకమ్మ, మొఘల్ మొరాద్, షేక్ బాబావలీ, లింగం బాబురావు, మల్లిశెట్టి సత్యన్నారాయణ, చందన నరసింహారావు, జనసేన నేత గుడివాక శివరావు తదితరులు పాల్గొన్నారు

## ఎడ్లంక, ఎదురుమొండి దీవి గ్రామాల పరిరక్షణకు చర్యలు తీసుకోవాలి



అవనిగడ్డ, మేజర్ న్యూస్ : కృష్ణానది వరదల కారణంగా కోతకు గురై కృష్ణానది గర్భంలో కలిసి పోతున్న అవనిగడ్డ మండలం పాత ఎడ్లంక,నాగాయలంక మండల ఎదురుమొండి దీవి గ్రామాల పరిరక్షణకు రాష్ట్ర ప్రభుత్వం తక్షణం చర్యలు తీసుకోవాలని ఆంధ్రప్రదేశ్ సాంప్రదాయ మత్స్యకారుల సేవా సమితి ప్రధాన కార్యదర్శి లకనం నాగాంజనేయులు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఆదివారం ఆయన స్థానిక విలేఖర్లతో మాట్లాడుతూ ఎప్పటి నుంచో ఈ గ్రామాలు వరద కోతకు గురౌతూ వ్యవసాయోగ్యమైన భూములు, నివాస గృహాలు కృష్ణానది గర్భంలో కలసి పోతున్నా పాలక పక్షాలు నిమ్మకు నీరెత్తి నట్లు వ్యవహరిస్తున్నవన్నారు. కృష్ణానదికి వరదలు వచ్చేలోపు ఈ గ్రామాల పరిరక్షణకు తక్షణం జి యోట్యూబ్ వాల్స్ నిర్మించి పటిష్ట పర్చాలని లకనం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# వందేళ్ళ పాఠశాలకు పూర్వవైభవం తీసుకురావాలి



## మోదుమూడి ఎం.పి.యు.పి పాఠశాల శతాబ్ది వార్షికోత్సవ సభలో ఎంఎల్ఏ మండలి

**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** వందేళ్ళ చరిత్ర కలిగిన మోదుమూడి ఎం.పి.యు.పి పాఠశాలకు పూర్వ వైభవం తీసుకు రావాలని ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ పిలుపునిచ్చారు. ఆదివారం మండల పరిధిలోని మోదుమూడి ఎం.పీ.యు.పీ స్కూల్ శతాబ్ది వార్షికోత్సవ సభలో ముఖ్య అతిథిగా పాల్గొన్న మండలి మాట్లాడుతూ అనంతామాత్యుడు జన్మించిన ఈ గ్రామానికి ప్రాచీన చరిత్ర ఉందన్నారు. వందేళ్ల చరిత్ర కలిగిన ఈ పాఠశాల లో ఒకప్పుడు వందలాది మంది విద్యార్థులతో ఉన్నతంగా ఉండేదని, మళ్ళీ విద్యార్థుల సంఖ్య పెంచి పూర్వ వైభవం తేవాల్సిన బాధ్యత గ్రామ పెద్దలపై, పూర్వ విద్యార్థులపై ఉందన్నారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు నిర్మించిన శతాబ్ది స్థూపాన్ని ఎమ్మెల్యే ఆవిష్కరించారు. కార్యక్రమంలో సర్పంచ్ బచ్చు బేబీ, ఎంపీటీసీ కటికల వసంత్, ఎంఈఓ అన్నపరెడ్డి పిచ్చియ్య, డీసీ వైస్ చైర్మన్ బచ్చు రఘునాథ్ ప్రసాద్, జనసేన గ్రామ అధ్యక్షులు బచ్చు వెంకట నారాయణ, టీడీపీ గ్రామ అధ్యక్షులు బచ్చు మల్లికార్జున రావు, ఏపీ భవన్ విశ్రాంత సమాచార పౌర సంబంధాల ప్రత్యేక అధికారి కంచర్ల జయరావు, సనకా వెంకట్ నాధ్ ప్రసాద్, హెచ్ఎం బచ్చు అమర్ నాథ్, ఎస్ఎంసీ చైర్మన్ గాజుల ద్వారకి, విశ్రాంత హెచ్ఎం బచ్చు వెంకటేశ్వరరావు, మాజీ సర్పంచ్ బచ్చు వెంకటేశ్వరరావు, పూర్వ విద్యార్థులు బచ్చు సుబ్రహ్మణ్యేశ్వరరావు, పూర్వపు ఉపాధ్యాయులు సనకా వెంకటేశ్వరరావు, బచ్చు వెంకటేశ్వరరావు, రేపల్లె వెంకటేశ్వరరావు, విశ్రాంత ఉపాధ్యాయులు గుడిసేవ విష్ణు ప్రసాద్, మార్క్ ఫెడ్ ఎండీ బచ్చు ఆదినారాయణ, డీ.ఆర్.డీ.ఓ శాస్త్రవేత్త బచ్చు వెంకట సుబ్రహ్మణ్యం, జిల్లా కోర్టు న్యాయవాది శిర్విశెట్టి నగధరనాథ్, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.



## తోట వెంకటేశ్వరరావు సేవలు మరువలేనివి పుస్తక ఆవిష్కరణ సభలో ఎమ్మెల్యే

**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** స్వర్గీయ తోట వెంకటేశ్వరరావు సేవలు మరువలేనివి అని శాసనసభ్యులు మండలి ప్రసాద్ అన్నారు. మండల పరిధిలోని మోదుమూడి గ్రామ ప్రముఖులు, సేవా కార్యక్రమాల ద్వారా గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపించిన స్వర్గీయ తోట వెంకటేశ్వరరావు జీవిత చరిత్ర పుస్తక ఆవిష్కరణ సభ ఆదివారం జరిగింది.

తోట అల్లుడు,ఉపాధ్యాయులు బచ్చు వెంకటేశ్వరరావు రచించిన ఈ పుస్తకాన్ని ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బుద్ధప్రసాద్ మాట్లాడుతూ తోట వెంకటేశ్వరరావు సేవలు స్మరించుకున్నారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులు ఆయనను సత్కరించారు. కార్యక్రమంలో నియోజకవర్గ యువ నాయకులు మండలి వెంకట్రామ్, జనసేన సీనియర్ నాయకులు బచ్చు వెంకట్ నాథ్ ప్రసాద్, టీడీపీ, జనసేన నాయకులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.



# తడిసి ముద్దయిన అవనిగడ్డ

**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** ఆదివారం ఉదయం పూట కురిసిన వర్షానికి అవనిగడ్డ తడిసి ముద్దయింది. అవనిగడ్డ లోని ప్రధాన రహదారులు సైతం వర్షపు నీరు పరవళ్ళు తొక్కింది శనివారం వరకు సూర్యుడు తన విశ్వరూపాన్ని చూపించగా ఆదివారం ఉదయం ఒక్కసారిగా వాతావరణం లో మార్పు వచ్చి ఉరుములు మెరుపులతో కూడిన వర్షం భారీ స్థాయిలో పడటంతో లోతట్టు ప్రాంతాలన్నీ జలమయం కాగా ప్రధాన రహదారికి ఇరువైపుల ఉన్న డ్రైనేజీ లోని పూడిక తీయకపోవడంతో వర్షపు నీరు పారుదలు లేక ప్రధాన రహదారుల్లో రెండు అడుగుల మేర పరవాలు తొక్కుతూ ప్రవహించింది. వర్షం ఆగిన రెండు గంటల పాటు ద్విచక్ర వాహనదారులు ప్రధాన రహదారి మీద తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు లోతట్టు ప్రాంతాలైన లంకమ్మ మన్యం రాజశేఖర్ పురం సింహాద్రి కాలనీ మండలిపురం బీసీ కాలనీ ఎస్సీ ఎస్టీ కాలనీలతో పాటు తొమ్మిదవ వార్డు లలో నీరు మోకాలు లోతు ప్రవహించగా కొన్ని గృహాలలో సైతం వర్షపు నీరు చేరడంతో కాలనీవాసులు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొన్నారు. ఇటుక రాయి వ్యాపారస్తులు కొంతమంది ఈ వర్షానికి తీవ్ర నష్టాన్ని ఎదుర్కోవాల్సి వచ్చింది. అరకొరగా ఉన్న మామిడి తోటల్లో కాయలు వేసిన గాలులకు నేలకోరిగాయి మొత్తం మీద మే నెలలో కురిసిన వర్షం ప్రజలను ఇబ్బందులు గురిచేసింది.





### మినుము కొనుగోలు కేంద్రాలు
## సద్వినియోగం చేసుకోవాలి



**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** మండల పరిధి లోని మోదుమూడి రైతు సేవా కేంద్రంలో నాఫెడ్, మార్క్ ఫెడ్ సంయుక్త ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మినుము కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే మండలి బుద్ధ ప్రసాద్ ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం క్వింటా మినుములను రూ.7,400లకు కొనుగోలు చేస్తున్నట్లు తెలిపారు. మండలంలో 500 క్వింటాళ్ల మినుములు కొనుగోలు అంచనాతో ఈ కేంద్రం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. మోదుమూడి, దక్షిణ చిరువోలులంక, పులిగడ్డ, వేకనూరు గ్రామాలతో పాటు మండలంలోని మిగిలిన గ్రామాల రైతులు కూడా ఈ కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో యువ నాయకులు మండలి వెంకట్రామ్, సీనియర్ నాయకులు బచ్చు వెంకట్ నాథ్ ప్రసాద్, ఏఓ వజ్రగిరి సౌరమ్మ, టీడీపీ, జనసేన గ్రామ అధ్యక్షులు బచ్చు మల్లికార్జునరావు, బచ్చు వెంకట నారాయణ, డీసీ వైస్ ప్రెసిడెంట్ బచ్చు రఘునాథ్ ప్రసాద్, నాయకులు బచ్చు శ్రీహరి, వీఏ నారాయణ, టెక్నికల్ అసిస్టెంట్ సబిత, కూటమి నాయకులు, రైతులు పాల్గొన్నారు.

## అయోధ్య రామ మందిర ప్రతిష్టలో గోపు సత్యనారాయణ



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** తాళ్లపాలెం పంచాయతీ రాయపల్లి గ్రామంలో శ్రీ అయోధ్య కోదండరామ స్వామి మందిర ప్రతిష్ట మహోత్సవం వైభవోపేతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న కృష్ణా జిల్లా తెలుగు రైతు అధ్యక్షులు గోపు సత్యనారాయణ మాట్లాడుతూ శ్రీ అయోధ్య కోదండరామ స్వామి మందిర ప్రతిష్ట మహోత్సవం రాయపల్లి గ్రామంలో నిర్వహించడం ఆ భగవంతుడి సంకల్పం అన్నారు. భక్తులకు ప్రసాద వితరణ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వంకా వీర నాగేశ్వరావు, పెదప్రోలు కుమార్, గోపు స్వామి, పాల్గొన్నారు.



## ఘనంగా శ్రీశ్రీశ్రీ భగీరథ మహర్షి జయంతి



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** ప్రభుత్వ ఆదేశాల మేరకు ఆదివారం శ్రీ భగీరథ మహర్షి జయంతి ను మచిలీపట్నం నగరపాలక సంస్థ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మచిలీపట్నం నగర పాలక సంస్థ కమిషనర్ సిహెచ్ వివిఎస్ బాపిరాజు తన ఛాంబర్‌లో శ్రీశ్రీశ్రీ భగీరథ మహర్షి చిత్రపటానికి పూల మాలలు వేసి అంజలి ఘటించారు. శ్రీశ్రీశ్రీ భగీరథ మహర్షి జయంతి మహోత్సవమును నిర్వహించినందుకు కమిషనర్ బాపిరాజు ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్ర మంలో మేనేజర్ ఇంచార్జ్ కెవిఎస్.ప్రసాద్, రెవెన్యూ ఆఫీసర్ ఎస్ వెంకటేష్, సీనియర్ అకౌంటెంట్ జి.అశ్విని కుమార్, నగరపాలక సంస్థ సిబ్బంది కర్ణ సాంబశివరావు, శేషు బాబు, సాయి నరసింహారావు,గణేష్ జతిన్ నాగ బుల్లయ్య,బ్రహ్మం అబ్దుల్, సుకుర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా ముగిసిన గ్రూప్-1 మెయిన్స్ రెండో రోజు పరీక్ష

**ఎన్టీఆర్ జిల్లా, మే 4, మేజర్ న్యూస్:** ఏపీపీఎస్సీ గ్రూప్-1 మెయిన్స్ పరీక్షలు శనివారం ప్రారంభం కాగా ఆదివారం రెండో రోజు ఇంగ్లిష్ పరీక్ష ప్రశాంతంగా ముగిసిందని.. జిల్లాలో మొత్తం 1,801 మంది అభ్యర్థులకు గాను 1,153 మంది (64.02 శాతం) హాజరైనట్లు జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ ఓ ప్రకటనలో తెలిపారు. ఈ నెల 3వ తేదీ నుంచి 9వ తేదీ వరకు గ్రూప్-1 మెయిన్స్ పరీక్షలు జరగనున్నాయి. రాత పరీక్ష (ట్యాబ్ ఆధారిత, డిస్క్రిప్టివ్) ఉదయం 10 గంటల నుంచి ఒంటిగంట వరకు జరుగుతుంది. విజయవాడలో ఆరు కేంద్రాల్లో ఈ పరీక్షలు జరుగుతున్నాయి. కలెక్టర్ లక్ష్మీశ ఆదివారం కలెక్టరేట్‌లో మాట్లాడుతూ అన్ని పరీక్ష కేంద్రాల్లో అభ్యర్థులు ప్రశాంత వాతావరణంలో పరీక్ష రాసేందుకు ఏర్పాట్లు ఉన్నాయని.. ఎక్కడా ఎలాంటి ఇబ్బంది లేదని తెలిపారు. ఉదయం ఈదురుగాలులతో కూడిన వర్షం పడినా.. యుద్ధప్రాతిపదికన స్పందించి, ట్రాఫిక్‌కు అంతరాయం లేకుండా చేశామన్నారు. తాగునీరు, మరుగుదొడ్లు, మెడికల్ క్యాంప్ తదితర ఏర్పాట్లు చేశామని తెలిపారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా పరీక్ష నిర్వహణలో అప్రమత్తంగా వ్యవహరించాలని లైజనింగ్ అధికారులు, అసిస్టెంట్ లైజనింగ్ అధికారులు, సూపర్‌వైజర్లు తదితరులను ఆదేశించినట్లు కలెక్టర్ లక్ష్మీశ తెలిపారు.

## రహదారి లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న దక్షిణ చిరువోలులంక గ్రామస్థులు..



**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** కల్వర్టు కోసం తవ్విన రహదారి పనులు పూర్తి చేయక పోవడంతో గత 30 రోజులుగా గ్రామస్తులు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. మండల పరిధిలోని దక్షిణ చిరువోలులంక రహదారి. నత్తనడకన కూడా పనులు చెయ్యడం లేదని ఈ మరమ్మతులు చేసేవాళ్ళని అధికారులు కూడా పట్టించుకోవడం లేదని గ్రామస్తులు వాపోతున్నారు. ఆదివారం అనుకోకుండా వాతావరణంలో మార్పులు వచ్చి పడిన వర్షానికి కల్వర్టు మీద వేసిన స్లాబ్ కాస్త మట్టి రోడ్డు అవతారం ఎత్తింది.. కల్వర్టు నిర్మాణం చేసిన తర్వాత దానిమీద రబ్బీస్ పోసే వాళ్ళు ఒక్కప్పుడు కానీ ఎక్కువ కాలం మన్నికగా ఉండటం కోసం మట్టిని త్రోలి ఉంటారని గ్రామస్తులు ఆ రోడ్డు మీద ప్రయాణం చేసేటప్పుడు ముక్కున వేలేసుకుంటున్నారు. రోడ్డు వెయ్యడం సంతోషమే కానీ ఇంత నిదానంగా వెయ్యడం ఏమిటని గ్రామస్థులు తమలో తమరు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.. ఈ రోడ్డు తర్వాత స్టార్ట్ చేసిన అవనిగడ్డ-కోడూరు రోడ్డు దాదాపుగా ముగింపు దశలో ఉంది కానీ 30అడుగుల కల్వర్టు కి ఇంకా ఎన్ని రోజులు తీసుకుంటారో అని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## అనారోగ్య బాధితులకి మేమున్నాం సేవా సంస్థ ఆర్థిక సాయం



**పెడన, మేజర్ న్యూస్:** ప్రముఖ న్యాయవాది లోకేష్ జన్మదిన సందర్భంగా నిరుపేదలకు ఎంతో కొంత సహాయం చేయాలని ఉద్దేశంతో మేమున్నాం సేవా సంస్థ ద్వారా అనారోగ్యంతో బాధపడుతున్న నిరుపేద కుటుంబానికి ఆర్థిక సహాయం న్యాయవాది చేతుల మీదుగా అందించారని మేమున్నాం సేవా సంస్థ చైర్మన్ వీనం శ్రీనివాసరావు తెలిపారు. ఈ మేరకు మఠం వీధిలో నివాసం ఉంటున్న వీణం వెంకట రత్నం కుటుంబానికి ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత కొంత కాలంగా అనారోగ్యం కారణం చేత అనేక ఇబ్బందులు పడుతున్నారని తెలిసి,ఆ కుటుంబానికి కొంత భరోసా ఇవ్వాలని తలచి మేమున్నాం సేవా సంస్థ తరపున ధాత లోకేష్ సౌజన్యంతో నగదు 4000/- లు,రెండు నెలలకు సరిపడ పచారీ సరుకులు, 25 కేజీల బియ్యం కొన్ని రకాల కూరగాయలు అందించామన్నారు. దీంతో స్థానికుల కొందరు ఆయనకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమానికి లాయర్ మిత్రులు శీరం ప్రభు, బండారులంక ఉదయ్ కుమార్, సభ్యులు వీణం అయ్యప్ప, నల్ల సాయిబాబు, పట్టిసపు పవన్ కళ్యాణ్, పిచ్చుక విజయ్, తదితరులు ఉన్నారు.

# నవ్యాంధ్ర భవితను మార్చనున్న క్వాంటమ్ వ్యాలీ టెక్‌పార్క్




**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** అమరావతి పనుల పునర్నిర్మాణంలో భాగంగా ప్రధాని నరేంద్ర మోదీ, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడులు శంఖుస్థాపన చేసిన క్వాంటమ్ వ్యాలీ టెక్ పార్క్ నవాంధ్ర భవితను మార్చే ప్రాజెక్టు అని పారిశ్రామికవేత్త, టీడీపీ నాయకులు బొబ్బా గోవర్ధన్ అన్నారు.. ఆదివారం అవనిగడ్డ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో బొబ్బా గోవర్ధన్ మాట్లాడుతూ ఐబీఎం, టీసీఎస్ సంస్థలు ఐఐటీ మద్రాస్ తో కలసి అమరావతిలో క్వాంటమ్ వ్యాలీ టెక్ పార్క్ ను అభివృద్ధి చేయనున్నారని దీని కారణంగా అమరావతిలో ఉద్యోగ అవకాశాలు పెంపొందటంతో పాటు ఈ ప్రాంత అభివృద్ధికి క్వాంటమ్ కంప్యూటింగ్ ఎంతగానో ఉపకరిస్తుందన్నారు.. అత్యంత కట్టుదిట్టమైన సైబర్ సెక్యూరిటీ కలిగి ఉండే క్వాంటమ్ కంప్యూటింగ్ రాబోయే రోజుల్లో టెక్ ప్రపంచాన్ని ఏలే సాంకేతికత అని, భారత ప్రభుత్వం రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దార్శనికత సమర్ధతను దృష్టిలో ఉంచుకొని ఇక్కడ ఏర్పాటు చేయాలన్న నారా లోకేష్ ప్రతిపాదనకు ఆమోదం తెలిపిందన్నారు.. కేవలం ఈ ఒక్క ప్రాజెక్టు కారణంగానే రాబోయే నాలుగైదు సంవత్సరాల్లో అమరావతిలో సైబరాబాద్ ను మించిన అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు.. మూడు, నాలుగు దశాబ్దాల క్రితమే సాంకేతిక రంగాన్ని అధ్యయనం చేసి రాబోయే మార్పులను ఊహించి ఆ ఫలాలను రాష్ట్రానికి అందివచ్చేలా చేసే ముందు చూపు చంద్రబాబు నాయుడిది అని, ఆ ముందు చూపుతూనే హైదరాబాద్ లో హైటెక్ సిటీ, సైబరాబాద్ లు నిర్మించిన కారణంగానే నేడు హైదరాబాద్ తలసరి ఆదాయం లో దేశంలోనే అగ్రగామిగా ఉందని, నేడు క్వాంటమ్ వ్యాలీ టెక్ సిటీ కూడా అలాంటి అద్భుతమే అని గోవర్ధన్ అన్నారు.. యువతకు స్థానికంగా గౌరవ ప్రదమైన ఉపాధి అవకాసాలు ఈ ప్రాజెక్టు కల్పిస్తుందని గోవర్ధన్ అన్నారు.. క్వాంటమ్ వ్యాలీ టెక్ పార్క్ ప్రతిపాదన తీసుకువచ్చిన మంత్రి నారా లోకేష్ కు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కు, కేంద్రాన్ని ఒప్పించిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కు, రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపాదనలు పంపిన వెంటనే చంద్రబాబు నాయుడు దార్శనీకతపై నమ్మకంతో అనుమతులు ఇచ్చిన ప్రధాని నరేంద్ర మోడీకి బొబ్బా గోవర్ధన్ కృతజ్ఞతలు తెలిపారు.. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు బండే శ్రీనివాసరావు, మేడికొండ విజయ్ పాల్గొన్నారు.

## భగీరథ మహర్షి జీవితం మనందరికీ ఆదర్శప్రాయం

### జిల్లా ఎస్పీ ఆర్.గంగాధరరావు



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** ఆదివారం భగీరథ మహర్షి జయంతి ని పురస్కరించుకొని జిల్లా పోలీస్ క్యాంప్ కార్యాలయ ఆవరణలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. జిల్లా ఎస్పీ ఆర్ గంగాధర రావు ఆయన




చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎస్పీ ఆర్ గంగాధరరావు మాట్లాడుతూ.భగీరథుడు చేసిన అపార తపస్సు ఫలితంగా గంగానది భూమికి చేరిందని ఆయన జీవితం మనందరికీ సేవా దృక్పథానికి నిలువెత్తు ఉదాహరణగా నిలుస్తుందన్నారు.ఆయన జీవితాన్ని మనందరం ప్రేరణగా తీసుకుని ముందుకు సాగాలని, సమాజంలో నీతి, ధర్మం విలసిల్లాలని ఎస్పీ ఆకాంక్షించారు.

## కొడాలి నాని ఆరోగ్యం కుదుటపడాలని పాదయాత్ర



**నందివాడ, మేజర్ న్యూస్:** నందివాడ మండల వై యెస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కొడాలి నానికీ శస్త్ర చికిత్స విజయవంతం అయినందున మండల కేంద్రమైన నందివాడ గ్రామం నుంచి వెన్ననపూడి లుర్థు మాత గుడి వరకు ఆదివారం పాదయాత్ర నిర్వహించి, కొడాలి నాని ఆరోగ్యం పూర్తిగా కుదుట పడాలని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పామర్రు మాజీ శాసన సభ్యులు కైలే అనిల్, వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు దుక్కిపాటి శశి భూషణ్, పాలడుగు రామ్ ప్రసాద్, దేశి రెడ్డి రామ్ మోహన్ రెడ్డి, పెయ్యాల ఆదాం,గొర్ల శ్రీను, గుళ్లపూడి చందు, కందుల నాగరాజు, తోట నాగరాజు, పూడి సుధాకర్,గోవాడ అశోక్, చింతాడ నాగూర్, కొండపల్లి రంగా రెడ్డి, కొండపల్లి కుమార్ రెడ్డి, లింగం సుందరావు,బట్టిపాటి శ్రీనివాస రెడ్డి,నందివాడ సర్పంచ్ సరేళ్ళ నాగేశ్వరావు, మండల పరిధిలోని వైఎస్ఆర్సిపి సర్పంచ్ లు, ఎంపీటీసీ సభ్యులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# పలు కుటుంబాలను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే కైలే





**పామర్రు మే 4 మేజర్ న్యూస్ :** పామర్రు మండల కేంద్రమైన పామర్రులో ఇటీవల మృతి చెందిన వారి కుటుంబాలను, ప్రమాదంలో గాయపడిన వ్యక్తిని మాజీ శాసనసభ్యుడు, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి కైలే అనిల్ కుమార్ ఆదివారం పరామర్శించారు.

ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన కూసం చిన్న వెంకటరెడ్డి కుటుంబాన్ని పరామర్శించి వారికి ధైర్యం చెప్పారు. అలాగే 16వ వార్డు సభ్యులు కూసం సుబ్బారెడ్డి ఇటీవల ప్రమాదం లో గాయపడగా ఆయనను పరామర్శించి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. అలాగే వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఏరువ కోటిరెడ్డి ఇటీవల మృతి చెందగా ఆదివారం జరిగిన ఆయన పెద్దకర్మ కార్యక్రమంలో పాల్గొని చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో కైలే అనిల్ కుమార్‌తో పాటు పార్టీ నాయకులు త్రినాథ్ రెడ్డి, కాకర్ల వెంకటేశ్వరరావు, ఆరేపల్లి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# పదవికే వన్నె తెచ్చిన నజీర్..



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ సర్వే, ల్యాండ్ రికార్డ్స్‌లో 34 సంవత్సరాలు ఉద్యోగ బాధ్యత నిర్వహించి పదవి విరమణ చేసిన ఏ.నజీర్ అహ్మద్ కు ఆదివారం కృష్ణాజిల్లా కలెక్టర్ కార్యాలయం కాన్ఫరెన్స్ హాల్లో వివిధ సంఘాల నాయకులు ఆధ్వర్యంలో ఘనంగా వీడ్కోలు సభ జరిగింది. కృష్ణాజిల్లా, ఇతర ప్రాంతాలలో కొన్ని వేల మందికి పెన్షన్ అకౌంట్స్ సెటిల్ చేయడంలో నజీరు సేవలు మర్చిపోలేరని విశ్రాంతి జిల్లా సర్వే అదనపు డైరెక్టర్ చలపతిరావు అన్నారు. 34 సంవత్సరాల సుదీర్ఘ ప్రయాణంలో పదవికే వన్నె ప్రభుత్వ ఉద్యోగి నజీర్ అహ్మద్ అని మచిలీపట్నం బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు లంకిశెట్టి బాలాజీ అన్నారు. ప్రభుత్వ వైద్యులు డాక్టర్ టి. వినయ్ కుమార్ మాట్లాడుతూ 37 సంవత్సరాలు ప్రభుత్వ సరిచేసిన నజీర్ వంటి ఉద్యోగులకు ప్రమోషన్ రాకపోవడం బాధాకరమని ప్రభుత్వ విధి విధానాలు మారాలని అన్నారు.ప్రముఖ వ్యక్తిత్వ వికాస నిపుణులు విడియాల చక్రవర్తి మాట్లాడుతూ నజీర్ వంటి సీనియర్ ఉద్యోగి వద్ద ఎందరో జూనియర్స్ ప్రభుత్వ విధి విధానాలు నేర్చుకున్నారని అన్నారు. కృష్ణాజిల్లా రెవెన్యూ ఉద్యోగుల మాజీ అధ్యక్షులు రామస్వామి మాట్లాడుతూ ప్రభుత్వ సర్వే డిపార్ట్మెంట్లో నిజాయితీతో పనిచేసి ప్రభుత్వానికి మంచి గుర్తింపు తెచ్చిన వ్యక్తి నజీర్ అని కొనియాడారు. ఎన్జీవో సంఘ జిల్లా అధ్యక్షులు రాము కార్యదర్శి ప్రసాద్ తదితరులు ప్రసంగించారు. అనంతరం నజీర్ దంపతులను ఘనంగా సన్మానించారు.



## ఏకత్వ పాఠశాలలో ఘనంగా స్విమ్మింగ్ పూల్ ప్రారంభం



**నందిగామ, మే 4, మేజర్ న్యూస్ :** స్విమ్మింగ్ అనేది ఒక సామాజిక క్రీడ. ఇది ఫిట్‌నెస్, కండరాల బలం, శ్రేయస్సును పెంచడానికి సహాయపడుతుందని నందిగామలోని ప్రముఖ విద్యావేత్త అమరనేని రమేష్ బాబు అన్నారు. వీర్లపాడు మండలం పొన్నవరం గ్రామంలోని ఏకత్వ పాఠశాలలో జాతీయ ప్రామాణాలతో కూడిన ఈతకొలను స్విమ్మింగ్ పూల్ ను ఆదివారం ఉదయం అమరనేని రమేష్ బాబు ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా రమేష్ బాబు మాట్లాడుతూ స్విమ్మింగ్ మొత్తం శరీరాన్ని వ్యాయామం చేస్తుందని ఇది ఫిట్‌నెస్ స్థాయిని మెరుగుపరుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఫౌండర్ డైరెక్టర్స్ అమరనేని మనోజ్, కార్తీక్, శాంతి, పాఠశాల ఉప ప్రధానోపాధ్యాయులు ఐశ్వర్య సాంబశివన్, వ్యాయామ విద్య విభాగాధిపతి విజయ్ కుమార్ గోగులమూడి, పాఠశాల ఇంచార్జ్ గ్రంధి వెంకటేశ్వరరావు, ఉపాధ్యాయులు బ్రహ్మం కోనేటి, ప్రసన్న, సుమలత, భవాని, విద్యాధరి, గాయత్రి, శివరాం ప్రసాద్, సైదా, హేమంత్ పాఠశాల తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రపంచ రికార్డులో యార్లగడ్డకు భాగస్వామ్యం గర్వకారణం




**అవనిగడ్డ మే 4, మేజర్ న్యూస్ :** ప్రపంచ రికార్డు సాధనలో యార్లగడ్డకు భాగస్వామ్యం గర్వకారణం అని అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ అన్నారు. ఆదివారం సాయంత్రం చల్లపల్లి మండలం పురిటిగడ్డలో ఉభయ తెలుగు రాష్ట్రాల యోగ చైతన్య యాత్ర ప్రపంచ రికార్డ్ యూనియన్ మహా సూర్య వందనము - 2025 విజేతలకు సర్టిఫికెట్ల పంపిణీ కార్యక్రమం జరిగింది. ప్రణవ సంకల్ప సమితి అధ్యక్షులు పతంజలి శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఏప్రిల్ ఏడో తేదీ ప్రపంచ ఆరోగ్య దినోత్సవం రోజున అరకులో 21,850 మంది యోగ సాధకులతో 108 నిముషాలలో 108 సార్లు సూర్య నమస్కారాలు చేయటం ద్వారా ఈ ప్రపంచ రికార్డ్ సాధించారు. ప్రపంచ రికార్డ్ సృష్టించిన అరకు మహా సూర్య వందనంలో చల్లపల్లి మండలం యార్లగడ్డ నుంచి భాగస్వాములు అయిన 15 మంది విద్యార్థులకు, గుంటూరు జిల్లాకు చెందిన తొమ్మిది మందికి అవార్డు సర్టిఫికెట్లు, జ్ఞాపికలను ఎమ్మెల్యే చేతులమీదుగా అందచేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బుద్ధప్రసాద్ మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోడీ, రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నిరంతర యోగ సాధన ద్వారానే అభివృద్ధి సాధన కోసం నిరంతరం పరిశ్రమించే శక్తిని పొందుతున్నారని తెలిపారు. దేశ, రాష్ట్ర అధినేతలు ఇద్దరు యోగాకు అత్యంత ప్రాముఖ్యత ఇస్తున్న నేపథ్యంలో రాబోయే యోగా దినోత్సవం మరెన్నో అద్భుతమైన రికార్డులు సాధించే స్థాయిలో జరగబోతోంది అనడంలో ఎలాంటి అతిశయోక్తి లేదన్నారు. భారతదేశంలో పుట్టి ప్రపంచ పరివ్యాప్తంగా ఆదరణ పొందుతున్న యోగాకు ఐక్యరాజ్య సమితి ద్వారా జూన్ 21వ తేదీ ప్రపంచ దేశాలన్నీ యోగా దినోత్సవంగా జరుపుకునేలా చేసిన భారత ప్రధాని నరేంద్ర మోడీ యోగాకు విశిష్ట ప్రాధాన్యత ఇచ్చారన్నారు. కరోనా విపత్తు వేళ భారతీయ సంస్కృతిలో భాగమైన ప్రాణాయామం, యోగ ప్రయోజనాలు ప్రతి ఒక్కరు గుర్తించారన్నారు. అరకులో వేలాదిమంది గిరిజనులతో ప్రపంచ రికార్డు స్థాయిలో యోగ నిర్వహించిన పతంజలి శ్రీనివాసును అభినందించారు. కార్యక్రమంలో ఆయుష్ హాస్పిటల్స్ చైర్మన్ డాక్టర్ యార్లగడ్డ రమేష్, విశ్రాంత ఆర్.టీ.ఏ నాదెళ్ళ శివరామకృష్ణ, యార్లగడ్డ సర్పంచ్ యార్లగడ్డ హేమాంజనేయ ప్రసాద్, ఫిజికల్ ఎడ్యుకేషన్ ప్రొఫెసర్ మత్తి హరిగోపాల్, జనసేన నాయకులు ఠాగూర్ అజయ్ వర్మ, మాజీ సర్పంచ్ పరుచూరి సురేష్, ప్రముఖులు యార్లగడ్డ శ్రీనివాసరావు, నాదెళ్ల వెంకట నరసయ్య, తొట్టెంపూడి రాధాకృష్ణ, మల్లిపెద్ది త్రివిక్రమ్, గుత్తికొండ వరప్రసాద్, యోగ ట్రైనర్లు ఎం.శేష ప్రసన్న, ఎం.నాగరాజు, ఏ.శ్రీనివాసరావు పాల్గొన్నారు.

## విజయవాడకు కొత్త సైనిక్ స్కూల్ ఈ ఏడాది నుంచే అడ్మిషన్లు

**విజయవాడ మే 4, మేజర్ న్యూస్ :** విజయవాడకు సమీపంలో కేతనకొండలో కొత్తగా సైనిక్ స్కూల్ రాబోతోంది. జూన్ నెల నుంచి ఐదు, ఆరో తరగతిలో అడ్మిషన్లు ప్రారంభం కాబోతున్నాయి. ఇప్పటికే రాష్ట్రంలో విజయనగరం జిల్లా కోరుకొండ, చిత్తూరు జిల్లా కలికిరి, నెల్లూరు జిల్లా కృష్ణపట్నం సమీపంలో సైనిక్ స్కూళ్లు ఉన్నాయి. తాజాగా విజయవాడ సమీపంలోని కేతనకొండలో నాలుగోది ఏర్పాటు కానుంది. విద్యాభారతి ఆధ్వర్యంలో నేతాజీ సైనిక్ స్కూలు పేరుతో దీనిని ఏర్పాటు చేయబోతున్నట్లు విద్యాభారతి దక్షిణ మధ్య క్షేత్ర కార్యనిర్వాహక కార్యదర్శి, నేతాజీ సైనిక్ స్కూల్ సొసైటీ కార్యనిర్వాహక కార్యదర్శి లింగం సుధాకర్ రెడ్డి చెప్పారు. సైనిక్ స్కూల్ ఏర్పాటుకు సంబంధించిన బ్రోచర్లను స్థల, భవన దాత చలసాని బాబూ రాజేంద్రప్రసాద్, నేతాజీ సైనిక్ స్కూల్ సొసైటీ కార్యదర్శి వాసిరెడ్డి వినోద్ కుమార్, స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ మాజీ ఛైర్మన్ డాక్టర్ సీఎల్ వెంకట్రావుతో కలిసి ఆవిష్కరించారు. ఏపీ, తెలంగాణ రాష్ట్రాల్లోని 67 శాతం మందికి స్థానిక కోటా కింద ఈ పాఠశాలల్లో ఇస్తున్నట్లు పాఠశాల నిర్వాహకులు చెప్పారు. ఆరో తరగతిలో ప్రవేశానికి నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ ఆధ్వర్యంలో ఆలిండియా సైనిక్ స్కూల్ ఎగ్జామినేషన్ ఏప్రిల్ 5వ తేదీన నిర్వహించిన పరీక్షల్లో అర్హత పొందిన విద్యార్థులకు అవకాశం ఉంటుందని చెప్పారు. జూన్‌లో ముఖ్యమంత్రి చంద్రబాబు, కేంద్రమంత్రులు రాజ్‌నాథ్ సింగ్, బండి సంజయ్ చేతులమీదుగా నేతాజీ సైనిక్ స్కూల్ ప్రారంభం కానుందని నిర్వాహకులు తెలిపారు.

## కూటమి ప్రభుత్వంలో తెలుగు సంస్కృతి పునరుజ్జీవం

### అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్

### ఘనంగా బొప్పన ఆంజనేయులు శత జయంతి ముగింపు వేడుకలు



**మొవ్వ మే 4, మేజర్ న్యూస్ :** కూటమి ప్రభుత్వంలో తెలుగు సంస్కృతి పునరుజ్జీవం సాధ్యమనే విశ్వాసం కలిగిందని అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ అన్నారు. ఆదివారం మొవ్వలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సృజనాత్మకత సంస్కృతి సమితి సౌజన్యంతో ప్రముఖ కళా పోషకులు బొప్పన ఆంజనేయులు శతజయంతి ముగింపు ఉత్సవాల సందర్భంగా వారి కుమారుడు బొప్పన నరసింహారావు (బుజ్జి) తమ సంస్థ "కళా విపంచి" ఆధ్వర్యంలో సంగీత నృత్య నాటక ఉత్సవాలు మూడు రోజుల పాటు



అత్యంత వైభవంగా నిర్వహించారు. ఆదివారం మధ్యాహ్నం మొవ్వ క్షేత్రయ్య కళ్యాణ మండపంలో ముగింపు సభకు ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఎమ్మెల్యే బుద్ధప్రసాద్ మాట్లాడుతూ ఐదేళ్ల తరువాత రాష్ట్రంలో కళా రత్న పురస్కారాలు నిర్వహించిన కూటమి ప్రభుత్వం కళలకు ఇచ్చే ప్రాధాన్యత మరోసారి చాటి చెప్పిందన్నారు. కళాకారులు చిరంజీవులు అయితే కళా పోషకులు చిరస్మరణీయులని, కళా పోషకునిగా కళా రంగానికి సేవలు చేసిన బొప్పన ఆంజనేయులు బాటలో వారి తనయుడు, కళా విపంచి అధ్యక్షులు బొప్పన నరసింహారావు (బుజ్జి) పయనిస్తూ కళా రంగానికి విశేష సేవలు అందిస్తున్నారని అభినందించారు. ప్రముఖ గాయకులు గజల్ శ్రీనివాస్ అద్భుతమైన గజల్స్ ఆలపించి ఆకట్టుకున్నారు. ఏపీ నాటక అకాడమీ చైర్మన్ గుమ్మడి గోపాలకృష్ణ, కళ పత్రిక సంపాదకులు మహమ్మద్ రఫీ ప్రసంగించారు. ఈ సందర్భంగా వివిధ రంగాల్లో లబ్ధ ప్రతిష్టులైన పెద్దలు, కళాకారులను ఘనంగా సత్కరించారు.



# నీట్ వ్రాత పరీక్షా కేంద్రాల వద్ద భద్రతా ఏర్పాట్లు



### ప్రత్యక్షంగా ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా ఎస్పీ ఆర్.గంగాధరరావు



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** పరీక్షా కేంద్రాల వద్ద బందోబస్తు విధులు నిర్వహిస్తున్న పోలీసు అధికారులు, సిబ్బందికి పలు సూచనలు ఆదివారం నిర్వహిస్తున్న నీట్ వ్రాత పరీక్ష ఎలాంటి అవకతవకలకు తావు లేకుండా సజావుగా సాగేందుకు మచిలీపట్నం పరిధిలోని కేంద్రీయ విశ్వవిద్యాలయం, కృష్ణ యూనివర్సిటీ 2 పరీక్షా కేంద్రాల వద్ద భద్రత ఏర్పాట్లను జిల్లా ఎస్పీ ఆర్.గంగాధరరావు, ప్రత్యక్షంగా పరిశీలించి అక్కడ విధుల్లో ఉన్న పోలీస్ సిబ్బందికి పలు సూచనలు జారీ చేశారు.పరీక్షా కేంద్రాలలోకి మొబైల్, డిజిటల్ వాచ్, బ్లూ టూత్, కాలిక్యులేటర్లు తదితర ఎలక్ట్రానిక్ పరికరాలను అనుమతించరాదని,పరీక్ష వ్రాసేందుకు వచ్చిన ప్రతి ఒక్క విద్యార్థిని పూర్తిగా తనిఖీ చేసిన తర్వాతే పరీక్ష హాల్లోకి అనుమతించాలన్నారు. ముఖ్యంగా,పరీక్షా కేంద్రాల పరిసరాల్లోకి అనధికార వ్యక్తులు ఎవరూ రాకుండా చూడాలని, స్టూడెంట్స్ ఐడి కార్డ్స్, హాల్ టికెట్లను క్షుణ్ణంగా పరిశీలించాలని,ఎటువంటి అనుమానాస్పదంగా అనిపించినా వెంటనే ఉన్నతాధికారులకు తెలియజేయాలని తెలిపారు. పరీక్ష రాసే అభ్యర్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూసుకోవాలని పరీక్ష నిర్వహక అధికారులకు ఎస్పీ తెలియజేశారు.

విద్యార్థుల భవిష్యత్తును నిర్దేశించే ఈ పరీక్ష ప్రశాంతంగా, సజావుగా జరగటానికి అన్ని పరీక్ష కేంద్రాల వద్ద పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందని, పరీక్షా కేంద్రాల వెలుపల 144 సెక్షన్ అమలులో ఉందని, ఈ పరీక్షలు ముగిశాక ఆ పత్రాలు పటిష్ట భద్రతా నడుమ స్ట్రాంగు రూంలకు తరలించడం జరిగిందని, పరీక్షా కేంద్రాల పరిసరాలలో ఎలాంటి జిరాక్స్, ఇంటర్నెట్ సెంటర్లు తీయకుండా చర్యలు చేపట్టామని ఎస్పీ ఆర్ గంగాధరరావు తెలిపారు.

# భక్తులతో కిక్కిరిసిన శ్రీకొండలమ్మ దేవస్థానం





**గుడ్లవల్లేరు మేజర్ న్యూస్ :** కృష్ణాజిల్లా, గుడ్లవల్లేరు మండలం, వేమవరం గ్రామములో వేంచేసియున్న శ్రీ కొండలమ్మ అమ్మవారి దేవస్థానములో ఈ రోజు ఆదివారం సందర్భముగా అత్యధిక స్థాయిలో భక్తులు శ్రీ అమ్మవారిని సుమారు 25,000 మంది భక్తులు దర్శించుకొనినారు. అత్యధిక స్థాయిలో భక్తులు శ్రీ అమ్మవారికి పాలపొంగళ్ళు సమర్పించి, వారి యొక్క మొక్కుబడులు తీర్చుకొనినారు. శ్రీ అమ్మవారి దేవస్థానమునకు విచ్చేసిన భక్తులకు త్రాగు నీరు, వేసవి కాలము కావడము వలన మజ్జిగ ఏర్పాటు చేసినారు., శానిటేషన్ ఏర్పాట్లు చేయటమైనది. శ్రీ అమ్మవారి దర్శనమునకు విచ్చేసిన భక్తులకు ఏ విధమైన అసౌకర్యములు కలగకుండా దర్శనం చేసుకొనుటకు దేవస్థాన కార్యనిర్వహణాధికారి ఆకుల కొండలరావు ఏర్పాట్లు పర్యవేక్షించినారు. శ్రీ కొండలమ్మ అమ్మవారి దర్శనమునకు విచ్చేసిన భక్తులకు ఏ విధమైన అసౌకర్యములు, అవాంఛనీయ, సంఘటనలు కలగకుండా గుడ్లవల్లేరు ఎస్ఐ సత్యనారాయణ, పోలీసు సిబ్బంది తగు బందోబస్తు ఏర్పాట్లు చేసినారు. అని ఆలయ కార్యనిర్వహణాధికారి ఆకుల కొండలరావు ఒక ప్రకటనలో తెలియజేసినారు.



# అకాల వర్షంతో ఇటుక బట్టీలకు అపార నష్టం

### ఇటుక బట్టీలను చిన్న తరహా పరిశ్రమలగా గుర్తించి ప్రభుత్వం ఆదుకోవాలి



**జి.కొండూరు మేజర్ న్యూస్ :** ఎన్టీఆర్ జిల్లా మైలవరం నియోజవర్గం జి కొండూరు మండల పరిసర ప్రాంతాల్లో ఆదివారం కురిసిన అకాల వర్షంతో అతలాకుతలమైన ఇటుక బట్టీలు తయారీకి రెడీగా ఉన్న ఇటుక బట్టీలను కాల్చేందుకు లాట్లు కట్టి కాల్చేందుకు రెడీ చేసిన సమయంలో ఆదివారం కురిసిన అకాల వర్షానికి రామాంజనేయులు చెందిన ఇటుక బట్టీలో సుమారు 5 లక్షలు ఇటుకలు నీటి పాలు అయిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు ఇల్లు పొలాలు తాకట్టు పెట్టి వడ్డీలకు లక్షలకు లక్షలు తెచ్చి ఇప్పటికే అప్పుల పాలయ్యామని అప్పులు తీర్చలేక అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని గత ప్రభుత్వంలో ఇటుక బట్టీలు వ్యవస్థ కుదేలైందనీ ఈ ప్రభుత్వంలోనైనా అప్పులు తీరతాయని ఆశించేమని మా ఆశలు నిరాశలు అయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు తానే కాక ఇంకా అనేక మంది సన్న చిన్న కారు ఇటుక బట్టీల యజమానులు కుదేలయ్యారని ఆయన తెలిపారు ప్రభుత్వం తమను ఆదుకోవాలని చేయూత కల్పించాలని పలువురు ఇటుక బట్టి యజమానులు వేడుకొన్నారు.

## నేడే ప్రజా సమస్యల పరిష్కార వేదిక - మీకోసం



### కృష్ణాజిల్లా కలెక్టర్ డీకే బాలాజీ

**మచిలీపట్నం, మేజర్ న్యూస్ :** నేడే ( సోమవారం) కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఉదయం 10:30 గంటల నుండి ప్రజా సమస్యల పరిష్కార వేదిక – మీకోసం (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టం) కార్యక్రమం నిర్వహించి ప్రజల నుండి అర్జీలు స్వీకరించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజలకు పాలనను మరింత చేరువ చేయడానికి ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థను మండల, మున్సిపల్ స్థాయిలకు ప్రభుత్వం వికేంద్రీకరించినట్లు ఆయన తెలిపారు. జిల్లా కేంద్రంతో పాటు అన్ని డివిజన్, మండల కేంద్రాల్లో, మునిసిపల్ కార్యాలయాల్లో కూడా ప్రజా సమస్యల పరిష్కార వేదిక– మీకోసం కార్యక్రమం జరుగుతుందని కలెక్టర్ వివరించారు. అర్జీదారులు ఈ విషయాన్ని గమనించి తమ ఫిర్యాదులను సమీపంలోని మండల కార్యాలయాలు లేదా మున్సిపల్ కార్యాలయాలలో అందజేయవచ్చన్నారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక – మీకోసం కాల్ సెంటర్ నంబర్ 1100 కు ప్రజలు ఎవరైనా సరే కాల్ చేసి అర్జీ నమోదు చేసుకోవడంతోపాటు వారి అర్జీ స్థితిని తెలుసుకోవచ్చన్నారు. కావున ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవలసినదిగా జిల్లా కలెక్టర్ కోరారు.

## నేడ ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా వినతుల స్వీకరణ



### ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ

**విజయవాడ, మేజర్ న్యూస్ :** ఈ నెల 5వ తేదీ సోమవారం కలెక్టరేట్ లోని పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టం) కార్యక్రమం ద్వారా ప్రజల నుండి వినతులు స్వీకరించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ ఒక ప్రకటనలో తెలిపారు ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రజా సమస్యల పరిష్కారానికి పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టమ్ (పీజీఆర్ఎస్) ద్వారా అర్జీల స్వీకరణ చేపట్టనున్నట్టు తెలిపారు. కలెక్టరేట్, డివిజన్, మునిసిపల్, మండల కేంద్రాల్లో సంబంధిత అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండి అర్జీలు స్వీకరిస్తారన్నారు. జిల్లా కేంద్రంతో పాటు, డివిజన్, మండల కేంద్రాలు, మునిసిపల్ కార్యాలయాల్లో కూడా ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టం) కార్యక్రమం జరుగుతుందని, ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ ఆ ప్రకటనలో కోరారు.

## నేడు ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక

### విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర



**విజయవాడ కార్పొరేషన్, మేజర్ న్యూస్ :** ప్రజల ప్రతి సమస్యకు పరిష్కారం చూపే విధంగా ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక ఈ సోమవారం కూడా విజయవాడ నగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయ తో పాటు జోనల్ కార్యాలయంలో కూడా ఉదయం 10 నుండి మధ్యాహ్నం 1:00 వరకు జరుగుతుందని తెలిపారు విజయవాడ నగర పాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర ప్రజలు విజయవాడ నగరపాలక సంస్థ సంబంధిత సమస్యలను సోమవారం ఉదయం 10:00 నుండి మధ్యాహ్నం 1 గంట వరకు ప్రధాన, జోనల్ కార్యాలయాలలో తమ ఫిర్యాదులను దరఖాస్తు చేసుకొని అధికారులకు అందించవచ్చుని తెలిపారు. నగరంలోని ప్రజలంతా ఈ అవకాశాన్ని వినియోగించుకుని తమ సమస్యలను అధికారులకు తెలియజేసి త్వరితగతిన పరిష్కారం పొందగలరని కమిషనర్ విజ్ఞప్తి చేశారు.

18 వసంతాల 'సూర్య' మహాయజ్ఞంలో 'సూర్య' అక్షర సైనికుల భాగస్వామ్యంతో అనితర సాధ్యం కాని ఎన్నో లక్ష్యాలను అధిగమించింది. ఈ ప్రస్థానంలో సూర్యాక్షరంతో మమేకమైన 'సూర్య' కుటుంబ సభ్యులందరికీ అక్షర నమస్సులు. మాకు తోడుగా నిలుస్తున్న పాఠకులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు పేరుపేరున కృతజ్ఞతాభివందనాలు.

ఇట్లు
ఎన్.వెంకట్, ఎన్టీఆర్ - కృష్ణా బ్యూరో
ఫోన్ : 9642 980 999